సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
మంగళవారం 14 మే 2024 పేజీలు 8

# పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; తమ ఓట్లు గల్లంతు కావడంతో షేక్ పేట లో ఓటర్లు ఆందోళనకు దిగారు. షేక్ పెట్ లో ఓట్లు గల్లంతైన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ షేక్ పేట్ డివిజన్ లో దాదావు 3వేల ఓట్లను డిలీట్ చేశారనీ, గత అసెంబ్లీ ఎన్నికల్లోనే వారంతా ఓటు వేశారని, ఇప్పుడేమో డిలీట్ అయ్యాయని చెప్పారు. బీజేపీకి వ్యతిరేకంగా అధికారులు ఓట్లను తొలగించారనీ, కేవలం ఒక వర్గానికి చెందిన వారి ఓట్లను మాత్రమే డిలీట్ చేశారన్నారు. వారం రోజులు కిందట ఓటర్ స్లిప్లను పంచారనీ, ఇప్పుడు లిస్ట్ లో ఓటర్ల పేర్లు డిలీట్ అయ్యాయనీ తెలిపారు. అధికారులు కావాలనే ఓట్లను డిలీట్ చేశారనీ, దీనిపై పోరాడుతామని కిషన్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే జిల్లా ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశాననీ, దినియాపి సమగ్ర దర్యాప్తు చేస్తామని హామీ ఇచ్చారనీ, రాష్ట్ర, కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయబోతున్నామని తెలిపారు.

# నా విజయం తథ్యం

## పట్నం సునీత మహేందర్ రెడ్డి



కూకట్ పల్లి,మేజర్‌న్యూస్‌ః మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో తన విజయం తథ్యమని మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణాలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో కూకట్ పల్లి నియోజకవర్గంలో పలు పోలింగ్ స్టేషన్లను సందర్శించిన మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆమె గెలువు పై ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మారు గ్యారెంటీ లతో అధికారంలోకి వచ్చిందని దాంట్లో ఐదు గ్యారంటీలు అమలు చేశారని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మరింత అభివృాఎద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ కోటంరెడ్డి వినయ్ రెడ్డి, నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి



కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియో జకవర్గంలోని 128 చింతల్ డివిజన్, 130 సుభాష్ నగర్ డివిజన్, 131 కుత్బుల్లాపూర్ డివిజన్, 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని పోలింగ్ సెంటర్లను సోమవారం ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే కేపీ. వివేకానందతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి రాగిణి లక్ష్మారెడ్డి పోలింగ్ సెంటర్లలో ఓటర్లకు అందుతున్న వసతులను, పోలింగ్ నిర్వహణను తెలుసుకున్నారు. ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పోలింగ్ సెంటర్ వెలుపల నాయకులు, కార్యకర్తలతో ఎన్నికల నిర్వహణ తీరుపై చర్చించారు.



హైదరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ని ఓ పోలింగ్ బూత్ లో సోమవారం తన ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపి అసదుద్దీన్ ఓవైసీ.

# పోలింగ్ ప్రశాంతం

## -ఆర్.ఓ. అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లోక్‌సభ స్థానానికి సోమవారం జరిగిన ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని హైదరాబాద్ పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి తెలిపారు. హైదరాబాద్ లోక్‌సభ స్థానానికి సోమవారం నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి తన ఛాంబర్‌నుంచి హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని మలక్‌పేట్, కార్వాన్,గోషామహల్, చార్మినార్, చంద్రాయణ్‌గుట్ట, యాకుత్‌పురా, బహదూర్‌పురా అసెంబ్లీ సెగ్మెంట్లలలో జరిగిన ఎన్నికల సరళిని వెబ్ క్యాస్టింగ్‌ద్వారా మానిటరింగ్ చేస్తూ తన దృష్టికి వచ్చిన అంశాలపై అధికారులకు తగిన సూచనలు చేస్తూ అధికారులను అప్రమత్తం చేశారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్‌ను హైదరాబాద్ జనరల్ అబ్జర్వర్ పి.ఐ. శ్రీవిద్య ఉదయం ప్రత్యేకంగా పరిశీలించారు. పోలింగ్ ఉదయం 9.00 గంటలకు 5.6శాతం,11.00 గంటలకు 10.70శాతం, మధ్యాహ్నం 1.00 గంటలకు 19.37 శాతం, 3.00 గంటలకు 29.47 శాతం, సాయంత్రం 5.00 గంటలకు 39.17 శాతం పోలింగ్ జరిగిందని ఆయన తెలిపారు. సాయంత్రం 6.00 గంటలవరకు పూర్తిస్థాయి పర్సెంటేజీ శాతం వివరాలు కాస్త ఆలస్యం అయ్యాయి.

## ఓటు హక్కు వినియోగించుకున్న కొండా కుటుంబం



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌ః భారతీయ జనతా పార్టీ చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తన కుటుంబంతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. సోమవారం ఆయన రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలోని గొల్లపల్లి ధర్మసాగర్ మండల పరిషత్ పాఠశాలలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.అనంతరం కొండా విశ్వేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటే అత్యంత కీలకమని, తాము తమ పిల్లల భవిష్యత్తు తో పాటు దేశ భవిష్యత్తు కోసం ప్రజలంతా ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. పోలింగ్ ప్రక్రియలో విజయవంతంగా పనిచేస్తున్న పోలీసులు, పోలింగ్ సిబ్బందిని ఆయన అభినందించారు. వారి విశిష్ట సేవలను కొనియాడుతూ ధన్యవాదాలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పోలింగ్ జోరుగా కొనసాగుతోందని, అలాగే పట్టణ ప్రాంతాల్లో కూడా ప్రజలంతా తరలివచ్చి ఓటింగ్ లో పాల్గొనాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో పాటు ఆయన భార్య సంగీత రెడ్డి, పెద్ద కుమారుడు అనందిత్ రెడ్డి, పెద్దకోడలు శ్రీయా రెడ్డి, చిన్న కోడలు రిషికా రెడ్డి తమ వినియోగించుకున్నారు.

సూర్య

మంగళవారం
14 మే 2024

# పాలకులని ప్రశ్నించేందుకు తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలి



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఓటు అనేది సామాన్యుల స్వరమని.. పాలకులని ప్రశ్నించేందుకు తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలంటే మతతత్వానికో, ప్రాంతీయతత్వానికో, కులతత్వానికో, ఇతరాత్ర ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని నేతలు సూచించారు. సోమవారం పార్లమెంటు ఎన్నికల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తత్వ గ్లోబల్ స్కూల్, 243 బూత్ లో క్యూ లైన్ లో శ్రీశైలం గౌడ్ నిలబడి తన ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక భాద్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ప్రజలను కోరారు.ఓటు హక్కును వినియోగించుకున్న కాంగ్రెస్ నేత, కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్

పార్లమెంటు ఎన్నికల సందర్భంగా గాజులరామారం లోని తత్వ గ్లోబల్ స్కూల్ లో కాంగ్రెస్ నేత, కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ ఓటు వేశారు. ప్రతి ఒక్కరు ఓటింగ్ లో పాల్గొనాలని ఆయన ప్రజలను కోరారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవటం, స్వేచ్ఛ, సమానత్వం, హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరం కంకణబద్ధులం కావాలన్నారు. ఓటు ద్వారా మచ్చలేని వ్యక్తులను చట్టసభలకు ఎన్నుకోవటం... వారికి పరిపాలన పగ్గాలు అప్పగించటం మన చేతుల్లోనే ఉందని కూన శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.

## కష్టపడి పనిచేసిన కాంగ్రెస్ నేతలకు కృతజ్ఞతలు

### కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: మల్కాజ్ గిరి పార్లమెంట్ సెగ్మెంట్ లో కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలువు తధ్యమని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలువు కోసం గత నెలరోజులుగా ఎండలు మండిపోతున్నప్పటికీ అహర్నిశలు శ్రమించి, రాతనక, పగలనక గడప గడపకు తిరిగి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పిలువు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారెంటీలను, ఏఐసీసీ ప్రకటించిన పాంచ్ న్యాయ్ పథకాలను ఓటర్లకు వివరించి కాంగ్రెస్ పార్టీ విజయానికి కృాఎషి చేసిన మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, వారిని వెన్నంటి ఉండి నడిపించిన నాయకులకు నా హృాఎదయ పూర్వక కృాఎతజ్ఞతాభివందనములు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల కష్టం ఊరికే పోదని, పోలింగ్ సరళిని చూస్తుంటే కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యం అని నమ్మకం కలిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ విజయం కోసం నిరంతరం కష్టపడ్డ కార్యకర్తలను పార్టీ కడువులో పెట్టుకొని చూసుకుంటుందన్నారు.

### ఓటు హక్కు వినియోగించుకున్న గొట్టిముక్కల పాండురంగారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు పట్టభద్రుల జేఏసీ అధ్యక్షుడు గొట్టుముక్కల పాండురంగా రావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు వాడతారు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించారని ప్రతి ఒక్కరు ఓటు వేసి ఐదేళ్ల తమ జీవిత భవిష్యత్తును మార్చుకోవాలన్నారు.

### ఓటు హక్కు వినియోగించుకున్న వివి రావు దంపతులు



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: ఎన్నికల నిఘా సమితి అధ్యక్షుడు వివి రావు దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరుందిన కూకట్పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని 5వ పేజీలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్ లో వివి రావు ఆయన సతీమణి గీత ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వివి రావు మాట్లాడుతూ ఓటు హక్కు సామాన్య మానవునికి వజ్రాయుధమని ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకుని భారతదేశ ఔన్నత్య ఆదర్శానికి తోడ్పాటు అందించాలని కోరారు.

### ఓటు హక్కు వినియోగించుకున్న గొట్టిముక్కల పద్మారావు



కూకట్ పల్లి, మేజర్ న్యూస్:కూకట్ పల్లి సీనియర్ నాయకులు గొట్టిముక్కల పద్మారావు ఆయన సతీమణి విజయలక్ష్మి ఓటు హక్కు వినియోగించుకున్నారు. కూకట్ పల్లి వివేకానంద నగర్ లోని డిఏవి స్కూల్ లో గొట్టిముక్కల పద్మారావు దంపతులు సోమవారం ఉదయం ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## ఓటు ఒక హక్కే కాదు ఆయుధం

**- ప్రతి ఓటర్ తమ ఓటును సద్వినియోగం చేసుకోండి**

**-సలోజిపల్లి మస్జిద్ ఈ ఖాద్రీయా కమిటీ సదర్ మహమ్మద్ శబొద్దీన్**



హైదరాబాద్, మేజర్ న్యూస్ : సాలోజిపల్లి గ్రామం ప్రాథమిక పాఠశాలలో సలోజిపల్లి మస్జిద్ ఈ ఖాద్రీయా కమిటీ సదర్ మహమ్మద్ శబొద్దీన్ తన కుటుంబంతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశ రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజలందరూ ఏకమై ప్రజాస్వామ్య విలువలను కాపాడే విధంగా ప్రతి ఓటర్ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు.

## కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేసిన ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ






శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల సందర్బంగా సోమవారం శేరిలింగంపల్లి నియోకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ కుటుంబంతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వివేకానంద నగర్ లోని సొసైటీ ఆఫీస్ లోని పోలింగ్ కేంద్రంలో సతీమణి శ్యామలాదేవి,కుమారుడు పృాఎథ్వీ,కోడలు భార్గవి,కార్పొరేటర్ రోజాదేవి రంగారావు కుటుంబంతో క్లిసి ఓటు హ్క్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓటు మనకు రాజ్యాంగం కల్పించిన హక్కు. దాన్ని వినియోగించుకోవడం మన బాధ్యతని అన్నారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని శేరిలింగంపల్లి,హాఫీజ్ పెట్,చందానగర్,మియాపూర్,మాదాపూర్,గచ్చిబౌలి డివిజన్ లలో ఓటింగ్ సరళిని స్థానిక కార్పొరేటర్లు,బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు.



కాప్రా,మేజర్ న్యూస్..కాప్రా సర్కిల్ పరిధిలోని మీర్ పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలు తిరుమలనగర్ మండల పరిషత్ పాఠశాలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ భారత దేశ ప్రజల బంగారు భవిష్యత్తు కోసం భాద్యత కలిగిన పౌరులుగా రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రజలందరూ వినియోగించుకోవాలన్నారు.



వెంగళ్ రావునగర్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని లో ఓటుహక్కు వి ని యో గి ం చ ు కు న్న కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ జాతీయ కార్యదర్శి డాక్టర్ పి.వి.రవి శేఖర్ రెడ్డి



బంజారాహిల్స్ రోడ్ నెం 02, షేక్ పేట ఎంఆర్ఓ కార్యాలయంలో కుటుంబ సభ్యులు, కాలనీ వాసులతో కలసి ఓటు హక్కు వినియోగించుకున్న ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్ర రెడ్డి ఓటు రాజ్యాంగం ఇచ్చిన ఆయుధమని, మన భవితను నిర్ణయించుకునే సాధనమని అన్నారు. మేజర్ న్యూస్/ జుబ్లీహిల్స్

## కష్టపడి పనిచేసిన బిజెపి నేతలకు కృతజ్ఞతలు

### రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి కార్యదర్శి చెన్నమనేని స్రవంతి



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలువు తధ్యమని రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి కార్యదర్శి చెన్నమనేని స్రవంతి అన్నారు.

చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలువు కోసం గత నెలరోజులుగా ఎండలు మండిపోతున్నప్పటికీ అహర్నిశలు శ్రమించి, రాతనక, పగలనక గడప గడపకు తిరిగి భారతీయ జనతా పార్టీ అధిష్టానం పిలువు మేరకు భారతీయ జనతా పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలతో పాటు వారికి వెన్నంటి ఉండి నడిపించిన నాయకులకు తన హృాఎదయ పూర్వక కృాఎతజ్ఞతాభివందనములు తెలిపారు. బిజెపి నాయకులు కార్యకర్తలు శ్రేణుల కష్టం ఊరికే పోదని, పోలింగ్ సరళిని చూస్తుంటే చేవెళ్ల బిజెపి పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలువు విజయం తథ్యం అని నమ్మకం కలిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ విజయం కోసం నిరంతరం కష్టపడ్డ కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుంది అన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న కార్పొరేటర్ రాగం కుటుంబ సభ్యులు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తన కుటుంబ సభ్యులతో కలిసి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. నల్లగండ్ల లక్ష్మి విహార్ ఫేష్ ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో రాగం నాగేందర్ యాదవ్ సతీమణి రాగం సుజాత,తనయులు రాగం అనిరుధ్ యాదవ్, రాగం అభిషేక్ యాదవ్ కలిసి కార్పొరేటర్ రాగం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# జాతరని తలపించే విధంగా లోక్ సభ ఎన్నికలు..



నిజాంపేట్ మేజర్ న్యూస్ :మునుపెన్నడూ లేని రీతిలో జాతరని తలపించే విధంగా లోక్ సభ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో సోమవారం ఉదయం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ లోని ఎం. పి. పి.ఎస్ స్కూల్ లో తమ ఓటు హక్కును వినియోగించుకుని, ప్రజాస్వామ్య

### అభివృద్ధిని నిర్దేశించే ఏకైక ఆయుధం ఓటు : కొలను శ్రీనివాస్ రెడ్డి

నిర్మాణంలో భాగమయ్యారు. వారితో పాటూ ఫణి, ఏలూరి సత్య (నాని), ప్రేమ్ కుమార్, శ్రీశైలం, శంకర్, హేమారెడ్డి లు కూడా వారి ఓటుహక్కును వినియోగించుకున్నారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పోలింగ్ కేంద్రాలైన జెడ్. పి.హెచ్.ఎస్ , విజ్ఞాన్ స్కూళ్ళకి వెళ్లి, అక్కడి పోలింగ్ బూత్ ఏజెంట్లు, ఇన్ ఛార్జిలతో కలిసి, ప్రజలకు ఓటర్ స్లిప్ లను అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఓటు ప్రజల భవిష్యత్తు, అభివృాఎద్ధిని నిర్దేశించే ఏకైక ఆయుధం అని, ప్రజలందరూ వారి ఓటుహక్కును వినియోగించుకోవాలని చైతన్యపరిచారు. ముఖ్యంగా భారీగా యువత ఓటు వేసేందుకై ముందుకు రావడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న ప్రతీ ఒక్కరినీ అభినందించారు.

### ఓటు హక్కును వినియోగించుకున్న బీజేపీ నయాకుడు ఎం.ఎస్.ఆర్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఓటు హక్కును వినియోగించుకున్న బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటు హక్కును ఉపయోగించుకొని దేశ భవిష్యత్తుకు పాటుపడాలని కోరారు.

### గౌలిగూడలోని వాల్మీకి సమాజ్‌లోని పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్న గడ్డం శ్రీనివాస్ యాదవ్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ, మేజర్‌న్యూస్ః హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బి.ఆర్.ఎస్. అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ సోమవారం తన ఓటు హక్కును కుటుంబ సభ్యుల తోకల్సి గౌలిగూడలోని వాల్మీకి సమాజ్‌లోని బూత్ నెం. 151 లో వినియోగించుకున్నారు. అంతకు ముందు ఆయన పార్లమెంట్ నియోజకవర్గంలోని పలు పోలింగ్ బూత్‌లను సందర్శించి, అక్కడి సిబ్బందితో ఏన్నికల పోలింగ్ శాతం నమోదు గురించి అడిగితెలుసుకున్నారు.

### ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ కార్పొరేటర్ మిత్ర కృష్ణ



సిటీబ్యూరో, మేజర్‌న్యూస్ః మాజీ కార్పొరేటర్,కార్వాన్ నియోజకవర్గం కన్‌టెస్టెడ్ ఏమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ ఏస్సీ సెల్ మాజీ చైర్మన్ మిత్ర కృష్ణ సోమవారం తన ఓటు హక్కును గుడిమల్కాపూర్ డివిజన్‌లోని పోలింగ్ బూత్‌లో వినియోగించుకున్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న బి.ఆర్.ఎస్. సీనియర్ నాయకురాలు జింకా ఆలిస్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃబి.ఆర్.ఎస్. సీనియర్ నాయకురాలు జింకా ఆలిస్ సోమవారం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇటీవలే ఆమె బి.ఆర్.ఎస్. పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి టి. పద్మారావు గౌడ్‌కు మద్ధతుగా వెంగళరావునగర్ డివిజన్‌లో విస్తృతం ప్రచారం నిర్వహించి,స్థానిక ఓటర్లకు ఫోన్‌చేసి తమ విలువైన ఓటును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలంటూ వారిని చైతన్య పరిచారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు, ప్రజా సమస్యల పరిష్కారానికి నిజమైన నేతను ఏన్నుకునేందుకు ఓటు ఒక ఆయుధమని,తమ ఓటును ప్రతి ఒక్కరు పోలింగ్ కేంద్రానికివెళ్ళి వినియోగించుకోవాలన్నారు.

### ఓటు వేయడం పౌరుని జన్మ హక్కు.ఓటు వజ్రాయుధం లాంటిది సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు



నల్లకుంట, మేజర్ న్యూస్:భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ప్రజాస్వామ్య పరిర క్షణకు వజ్రాయుధం లాంటిదని సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు పేర్కొన్నారు. సోమవారం అంబరపేట నియోజకవర్గం, నల్లకుంట లోని ఓ పోలింగ్ కేంద్రాంలో సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఓటే మన స్వరం. ఓటేస్తేనే ప్రశ్నించే అధికారం వస్తుందని వివరించారు. అందుకే ప్రతి ఎన్నికల్లోనూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఓటు వేయడం జన్మ హక్కు, కర్తవ్యం, భాద్యత అని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు.

## ఓటు మన హక్కు

### వెంకటగిరి లో ఓటు వేసిన సిద్దిపేట జడ్జ్ శ్రావణి యాదవ్



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఓటు మన హక్కు అని, ప్రతి ఒక్కరూ ఓటు వెయ్యాలని సిద్దిపేట జడ్జ్ శ్రావణి యాదవ్ పేర్కొన్నారు. సోమవారం తన ఓటు ని వేయడానికి సిద్దిపేట నుంచి ప్రత్యేకంగా వచ్చి యూసఫ్ గూడా డివిజన్ వెంకటగిరి జ్ఞానక్షేత్ర స్కూల్ లో తన తండ్రి రమేష్ యాదవ్ తో కలిసి ఓటు వేశారు. ఓటు వేయడానికి ఉదయమే సిద్దిపేట లో బయలదేరి వచ్చారు. ప్రతి మనిషి కి తన ఓటు ద్వారా హక్కుని పొందాలని, పవిత్రమైన ఓటు ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యులు తో వినియోంచుకోవాలన్నారు.

### కొండాపూర్‌లోని చిరెక్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఓటు హక్కును వినియోగించుకున్న ఏ.సి.పి. కె.ఎం. కిరణ్‌కుమార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃలోక్‌సభ ఏన్నికల్లో భాగంగా సోమవారం నగర సి.సి.ఎస్. టీమ్-5 ఏ.సి.పి. కె.ఎం. కిరణ్‌కుమార్ ప్రత్యేకంగా కుటుంబ సభ్యులతోకల్సి కొండాపూర్‌లోని చిరెక్ ఇంటర్నేషనల్ స్కూల్‌లోగల పోలింగ్ బూత్‌కువెళ్ళి తమ ఓటును పూర్తిగా సద్వినియోగం చేసుకున్నారు. అనంతరం ఏ.సి.పి. కె.ఎం. కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కుకు ఎంతో విలువ ఉందని, ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును పూర్తిగా సద్వినియోగం చేసుకోవల్సిన అవసరం ఎంతో ఉంటుందన్నారు.

## బంగారు భవిష్యత్తుకు ఓటు ప్రధానం

### గన్ ఫౌండ్రి కార్పొరేటర్ దంపతులు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : మన బంగారు భవిష్యత్తు కోసం ఓటు హక్కును వినియోగించుకోవాలని గన్ ఫౌండ్రీ కార్పొరేటర్ డాక్టర్ సురేఖ, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు లు అన్నారు. సోమవారం గన్ ఫౌండ్రీ లోని కమ్యూనిటీ హాల్, బూత్ నెంబర్ 56 లో తమ ఓటు హక్కును ఇరువురు ఉపయోగించుకున్నారు. ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని అన్నారు. మన పిల్లలు, మన బంగారు భవిష్యత్తు కోసం సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

### ఓటు హక్కు పౌరుడి అస్థిత్వానికి ప్రతీక : శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ



దుందిగల్ మేజర్ న్యూస్ : ప్రస్తుత ఎన్నికల సమయంలో ప్రతి పౌరుడికి ఓటు ఎంతో కీలకం అని, ఓటు హక్కు పౌరుడి అస్తిత్వానికి ప్రతీక అని, ప్రపంచ స్థితిగతులను మార్చే శక్తి ఓటుకు మాత్రమే ఉందని దుండిగల్ పురపాలక చైర్-పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ, శంభీపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో దుండిగల్ పురపాలక చైర్-పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## మెరుగైన సమాజ నిర్మాణం కోసం ఓటు హక్కును వినియోగించుకోవాలి : నర్సారెడ్డి భూపతిరెడ్డి



దుందిగల్ మేజర్ న్యూస్ : మెరుగైన సమాజ నిర్మాణం కోసం ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ ఓటును ప్రలోభాలకు గురి కాకుండా నిర్భయంగా వినియోగించుకోవాలని నర్సారెడ్డి భూపతిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కొంపల్లి మునిసిపాలిటీ, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్, కొంపల్లి మునిసిపాలిటీ, 8 జిహెచ్ఎంసి డివిజన్లలో పార్లమెంట్ ఎన్నికల ప్రచార సరళిని మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డితో కలిసి టిపిసిసి ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

### చంచల్‌గూడ ప్రాంతంలో ఓటు హక్కును వినియోగించుకున్న ఇండియా చీఫ్ కో-ఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః

ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా చీఫ్ కో-ఆర్డినేటర్,ప్రముఖ సంఘ సేవకులు బింగి నరేందర్ గౌడ్ కుటుంబ సభ్యులతోకల్సి సోమవారం పోలింగ్ బూత్‌కువెళ్ళి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## దేశ గతిని మార్చేది... వ్యవస్థలో మార్పునకు నాంది పలికేది ఓటే : టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా కూకట్‌పల్లి నియోజకవర్గం కెపిహెచ్ బి డివిజన్ లో గీతాంజలి మోడల్ స్కూల్ బూత్ నెంబర్ 340 లో కుటుంబసమేతంగా టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, ఇందుమతి శ్రీరంగం, కుమారులు శ్రీరంగం శ్రీ సుధన్వ, శ్రీరంగం శ్రీ సుమేద్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఓటు ప్రతి ఒక్కరి బాధ్యత, అది ప్రతి పౌరుడి ఆయుధం, దేశ రాజకీయాలను, వవ్యస్థల ప్రక్షాళనకు ఉన్న ఒకే ఒక్క ఆయుధం అని అన్నారు. ప్రజా స్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, 5 ఏళ్లకోసారి దేశ పార్లమెంటుకు ఎన్నికలు జరువుకొని ప్రజలచేత ప్రజా ప్రతినిధులను ఎన్నుకొని మెరుగైన ప్రజాపాలనకు బాటలు వేస్తూ పౌరుల బంగారు భవితను ఓటే నిర్దేశిస్తుందని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజలే అంతిమ నిర్ణేతలని, ఓటు హక్కు అనే పదునైన ఆయుధమే దీనికి నిదర్శమని అన్నారు. సార్వత్రిక వయోజన ఓటు హక్కును భారత రాజ్యాంగం 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారతీయుడికి కల్పించబడింది అని అన్నారు. కుల,జాతి,మత,లింగ,బాషా వంటి భేదం లేకుండా కల్పించిన ఒక సార్వత్రిక సమానత్వ హక్కు ఇది అని, ఒక ఓటు ఒక విలువ అనే సూత్రాన్ని అనుసరించి సామాన్యులకే ప్రజాప్రతినిధులను ఎన్నుకునే అవకాశం కల్పించిందన్నారు.

## ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఓటింగ్ ప్రశాంతం



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్:18వ పార్లమెంట్ ఎన్నికలు రాష్ట్రవ్యాప్తంగా సోమవారం జరిగాయి. మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలోని ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజలు వారికి కేటాయించిన బూతులలో ప్రశాంతంగా అభ్యర్థులకు ఓటేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ ప్రణాళిక బద్ధంగా ప్రత్యేక కా ె ా ్య చ ్ ం ణ రూపొందించుకొని ఎన్నికలు సజావుగా జరగడంలో సఫలీకృాఎతులయ్యారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని ప్రముఖ రాజకీయ నాయకులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఓటు హక్కు విలువైనది : కేశబోయిన శ్రీధర్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడమే లక్ష్యంగా ఓటు వేశామని బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ అన్నారు అన్నారు. సోమవారం హిమాయత్ నగర్ డివిజన్ లోని 18 వ బూత్ లో ఓటు వేసిన అనంతరం ఓటర్లను కలిసి అభివాదం చేశారు . ఓటు ద్వారానే సరైన నాయకత్వాన్ని బలపరిచే అవకాశం ఉందని చెప్పారు. దేశంలో అభివృాఎద్ధి మరింత వేగంగా జరిగేందుకు సుస్థిర ప్రభుత్వం ఉపయోగపడుతుందని అన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న బిసి లీడర్ తెల్ల హరికృష్ణ, సదాలక్ష్మి, ఆకుల విక్రమ్ కుమార్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన బాగ్ అమీర్ వార్డ్ ఆఫీస్ లో మేడ్చల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం, బిసి జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృాఎష్ణ, సదా లక్ష్మి, ఆకుల విక్రమ్ కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా తెల్ల హరికృాఎష్ణ మాట్లాడుతూ జిల్లా లో ప్రతి ఒక్కరు కూడా ఓటు హక్కును ఓటు వేసి వినియోగించాలని కోరారు. భారత రాజ్యాంగం కల్పించిన గొప్ప సదవకాశాన్ని ప్రతి ఒక్కరు కూడా మీ బూతుల్లో ఓటును వేసి హక్కును వినియోగించాలని కోరారు.



మల్కాజ్ గిరి పార్లమెంట్ కూకట్ పల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని కూకట్ పల్లి జిల్లా పరిషత్ స్కూల్ లో 2 బూత్ లో ఓటు హక్కును కూకట్ పల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ విభాగ అధ్యక్షులు, కూకట్ పల్లి వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ బొట్టు విష్ణు వినియోగించుకున్నారు.



పార్లమెంట్ఎన్నికల్లో భాగంగా కుటుంబ సమే తంగా తెలంగాణ చలన చిత్ర వాణిజ్య మండలి కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కల పాం డురంగ రావు ఓటు హక్కును వినియో గించుకున్నారు.



యూసఫ్ గూడ డివిజన్ లో ఓటు వేసిన జుబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎం.ఎల్.ఏ, మీజీ కార్పొరేటర్ మురళీగౌడ్ దంపతులు. జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్:



వెంకటగిరి వాల్టర్ మెమోరియల్ హై స్కూల్ లో ఓటు వేసిన జుబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎం.ఎల్.ఏ వి.నవీన్ యాదవ్. జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్:



పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా హైదర్ నగర్ డివిజన్ పరిధి నిజాంపేట్ రోడ్డు లోని భాస్కర్ మోడల్ స్కూల్ పోలింగ్ కేంద్రంలో హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.



యూసఫ్ గూడా హై స్కూల్ లో ఓటు వేసిన సినీ నటి, బీజేపీ నాయకురాలు కరాటే కల్యాణి. జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్:



చిన్ననాటి స్నేహితులతో కలిసి సోమవారం పార్లమెంట్ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్న దుండిగల్ మున్సిపాలిటీ, భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి మేజర్ న్యూస్ దుందిగల్



యూసఫ్ గూడా ప్రభుత్వ స్కూల్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కిషన్ రెడ్డి వెంట జుబ్లీహిల్డ్ కంటెస్టెడ్ ఎంఎల్ లంకల డీక్ రెడ్డి, బీజేపీ నాయకులు. జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్;

## ఓటేసిన హిమాయత్ నగర్ కార్పొరేటర్ కుటుంబ సభ్యులు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : హిమాయత్ నగర్ డివిజన్లోని గురునానక్ హై స్కూల్లో కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ కుటుంబ సభ్యులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్ మాట్లాడుతూ... రాజ్యాంగం మనకు ప్రసాదించిన ఓటు హక్కును తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటు ద్వారానే మన బంగారు భవిష్యత్తును నిర్ణయించే సమర్ధవంతమైన నాయకుడిని ఎన్నుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. సుస్థిర ప్రభుత్వం మన వేసే ఓటు ద్వారానే ఏర్పాటు అవుతుందని చెప్పారు. అనంతరం కార్పొరేటర్ దంపతులు డివిజన్లోని పోలింగ్ బూతులను నాయకులతో కలిసి సందర్శించారు. ఓటర్లకు అభివాదం చేస్తూ, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని చెప్పారు. బూతులలో ఓటర్లకు కల్పించిన సౌకర్యాలను, పోలింగ్ సరళిని పరిశీలించారు. రిటర్నింగ్ అధికారులను, పోలీసులను శాంతియుత వాతావరణంలో ఓటింగ్ ముగిసేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఓటరు స్లిప్పు లేని వారికి కార్పొరేటర్ దగ్గరుండి సహాయం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల సరళినీ పరిశీలిస్తే కాంగ్రెస్ అత్యధిక స్థానాలు గెలుచుకోవడం సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు.

## వికసించే భారత్ అని చెప్పే బిజెపి ..

### దేశాన్ని విలపించే భారత్‌గా మార్చారు : బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : రాజ్యాంగ రక్షణ, రిజర్వేషన్ల పరిరక్షణ కోసం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి అని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలో పలు డివిజన్ లలో పోలింగ్ బూత్ లను మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ కోటింరెడ్డి వినయ్ రెడ్డి, నియోజకవర్గ ఇంఛార్జ బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కుమార్తె మనీషా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి సందర్శించారు. ఓటింగ్ జరుగుతున్న తీరు, పోలింగ్ సరళిని అడిగి తెలుసుకొని పలు పోలింగ్ బూత్ లను పరిశీలించి బూత్ స్థాయి నాయకులకు ఓటింగ్ శాతాన్ని పెంచడానికి తగిన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకురాళ్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



కూకట్ పల్లి జిల్లా పరిషత్ పాఠశాలలోని ఓటు హక్కుని వినియోగించుకున్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్



ఫతే నగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ తన ఓటు హక్కును ఫతేనగర్ జాన్సన్ గ్రామర్ స్కూల్లో వినియోగించుకున్నారు.



శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంశిగూడ నారాయణ స్కూల్ లో ఓటు హక్కు వినియోగించుకున్న ఆల్విన్ కాలనీ డివిజన్ బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు కాశీనాథ్ యాదవ్ దంపతులు

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు గారి తో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని పెంపొందించాలి అని అన్నారు. భారత రాజ్యాంగం 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిందని , ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. నేను కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నాను అని, రాష్ట్ర వ్యాప్తంగా ముమ్మరంగా ప్రజలు పోలింగ్ లో పాల్గొంటున్నారని తెలిపారు. ప్రజాస్వామ్యం బలపడలంటే అందురు ఓటింగ్ లో పాల్గొనాలి అని అన్నారు. ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామిక దేశం భారత్ దేశం అని, ప్రజలు తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకువాలి అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.

## కొండాపూర్‌లో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేసిన టీఎస్ఆర్టీసీ వీసీ సజ్జనార్

గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సైబరాబాద్ మాజీ కమిషనర్,టీఎస్ఆర్టీ ఏండి వీసీ సజ్జనర్ పార్లమెంట్ ఎన్నికల్లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొండాపూర్ చిరాక్ పబ్లిక్ స్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో సోమవారం తన కుటుంబ సభ్యులతో కలిసి ఆయన తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం కుల, మత, వర్గాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సమానంగా ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాన్ని కల్పించిదని అన్నారు. భవితకు భరోసానిచ్చే ఓటును నిస్వార్థంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకుని.. సమర్థ నాయకులను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి పౌరుడు ఓటు వేయడాన్ని సామాజిక బాధ్యతగా భావించి.. పార్లమెంట్ ఎన్నికల పోలింగ్లో పాల్గొనాలని అన్నారు. ఓటేసుందుకు సొంతూళ్లకు వెళ్లేవారి కోసం టీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసిందని చెప్పారు. రెండు రోజుల్లో రికార్డు స్థాయిలో 1.50 కోట్ల మంది బస్సుల్లో రాకపోకలు సాగించారని



తెలిపారు. తిరుగుప్రయాణంలోనూ అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి లోని శేషాద్రి నగర్ కమ్యూనిటీ హాల్లో పోలింగ్ స్టేషన్ 12 లో కూకట్ పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు వినియో గించు కున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి ఒక్కరు వారి ఓటు హక్కును వినియో గించుకోవాలని తెలిపారు.

## పోలింగ్ తీరును పరిశీలించిన ఎన్నికల అబ్జర్వర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పార్లమెంట్ ఏన్నికల నేపథ్యంలో సోమవారం లక్డికాపూల్‌లోని హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌నుంచి జనరల్ ఏన్నికల అబ్జర్వర్ శ్రీవిద్య,జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టిలు ప్రత్యేకంగా పోలింగ్ తీరును అక్కడి అధికార,సిబ్బందితోకల్సి పరిశీలించారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సునీత మహేందర్‌రెడ్డి, మధు యాష్కి గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃపార్లమెంట ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎల్బీనగర్ నియోజక వర్గం పరిధిలోని హయత్‌నగర్, వనస్థలిపురం, బిఎన్‌రెడ్డినగర్, లింగోజిగూడ, చైతన్యపురి డివిజన్ల పరిదిలోని పోలింగ్ కేంద్రాలను టి పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధు యాష్కిగౌడ్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ ఛీఫ్ ఏజెంట్ హరివర్ధన్‌రెడ్డిలు సందర్శించారు. మధ్యాహ్నం మల్కాజ్‌గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి పట్నం సునీత మహేందర్ రెడ్డి మధు యాష్కి గౌడ్‌తో కలిసి నియోజకవర్గంలోని పలు ప్రాంతాలను సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు.

### హయత్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో ఓటేసిన మధు యాష్కి గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా టి పిసిసి ప్రచార కమిటి చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధు యాష్కి గౌడ్ హయత్‌నగర్ ఓల్డ్ విలేజ్‌లోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కును వినియో గించు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దేశంలోని సామాన్యుల నుంచి కోటీశ్వరుల వరకు ప్రజలందరికి సమానంగా ఓటు హక్కును ఆయుధంగా ఇచ్చారని, దాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ




కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ప్రతి ఒక్కరు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు అరెకపూడి గాంధీ అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా వివేకానంద నగర్ లోని సొసైటీ ఆఫీస్ లోని పోలింగ్ కేంద్రంలో కార్పొరేటర్ రోజాదేవి రంగరావు తో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సతీమణి శ్యామలదేవి ,కొడుకు పృథ్వి గాంధీ, కోడలు భార్గవి కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు, నాయినేనీ చంద్రకాంత్ రావు , కార్తిక్ రావు, రాంచందర్, జగదీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### బంజారాహిల్స్ రోడ్ నెం.13లోగల పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఖైరతాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్‌లోని మౌంట్ బంజారహిల్స్ రోడ్ నెం. 13లోని తెలంగాణ స్టేట్ ఇరిగేషన డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో సోమవారం హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఓటు వేసిన ఎమ్మెల్యే ముఠా గోపాల్...



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్లోని లేబర్ కమిషనర్ కార్యాలయం లో బూత్ నెంబర్ 2 కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠాగోపాల్, బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు ముఠా జై సింహా, మాజీ కార్పొరేటర్ ముఠా పద్మ నరేష్, డివిజన్ అధ్యక్షుడు ఎం రాకేష్ కుమార్, మాజీ చైర్మన్ మాచర్ల పద్మజ, సీనియర్ నాయకులు ముఠా నరేష్,మీడియా ఇన్చార్జి ముచ్చ కుర్తి ప్రభాకర్, ముచ్చకుర్తి పద్మ ఆకులశ్రీను, ఎస్టీ ప్రేమ్, పాశం రవి, బొట్టు శీను, ఆనంద్ గడమీదిశ్రీను, విక్కీ, వంశీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు

సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.

9494662279

మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072